
Vaachaspathi
Veda Vidya
www.vaachaspathi.com

# దుర్వాగణపతి వ్రతము

'దుర్వాంకురము'లనగాగరికచిగుళ్లు.వీటితోగణపతినిపూజిస్తారు.శ్రీ మహాగణపతియొక్క దుర్వాగణపతి వ్రతము ఈవిధంగా చేయవలెను. 'శ్రావణ శుద్ధ చవితి' నాడు దుర్వాగణపతి వ్రతము చేయుదురు.

ఇంటిలో ఈశాన్య మూలలో స్థలమును శుద్ధి చేసి, అలికి, బియ్యపు పిండితోగాని, రంగుల చూర్ణములతో గాని, ముగ్గులు పెట్టి, దైవస్థాపన నిమిత్తమై ఒక పీటను వేయాలి. పీటమరీఎత్తుగాగాని, మరీ పల్లముగా గానీ ఉండకూడదు. పిదప ఆ పీటకు కూడా చక్కగా పసుపురాసి, కుంకుమతో బొట్టుపెట్టి, వరి పిండి (బియ్యపుపిండి) తో ముగ్గు వేయాలి. సాధారణంగాఅష్టదళపద్మాన్నేవేస్తారు. పూజ చేసేవారు తూర్పుముఖంగా కూర్చోవాలి. ఏ దైవాన్ని పూజింజబోతున్నారో ఆ దైవంయొక్క ప్రతిమనుగాని, చిత్రపటమునుగాని ఆ పీటపై ఉంచాలి. ముందుగా పసుపుతో గణపతిని తయారు చేసి (పసుపును షుమారు అంగుళం సైజులో త్రికోణ ఆకృతిలో ముద్దగాచేసి), దానికి కుంకుమ బొట్టు పెట్టి, పిదప ఒకపళ్ళెంలోగాని,క్రొత్తతుండుగుడ్డమీదగానిబియ్యంపోసిదానిపై ఒక తమలపాకునుంచి, అందు పసుపు గణపతినుంచి అగరువత్తులు వెలిగించాలి. ఇపుడు పూజకు కావలసిన వస్తువులను అమర్చుకోవాలి. దీపారాధన నైఋతి దిశలో చేయవలెను.

**పూజకు కావలసిన వస్తువులు - దీపారాధన విధానము :**దీపారాధన చేయుటకు కుంది (ప్రమిద) వెండిదిగాని, ఇత్తడిదిగాని, మట్టిదిగాని వాడవచ్చును. కుందిలో 3 అడ్డవత్తులు 1 కుంభ వత్తి (మధ్యలో) వేసి నూనెతో తడుపవలెను. ఇంకొక అడ్డవత్తి నూనెతో తడిపి ఏకహారతిలో (కర్పూర హారతికి వాడే వస్తువు) వేసి ముందుగా ఏకహారతిలో వేసిన వత్తిని అగ్గిపుల్లతో వెలిగించి, వెలిగించిన వత్తితో కుందిలోని 1 అడ్డవత్తి 1 కుంభవత్తి వెలిగించవలెను. తర్వాత చేయి కడుక్కొని నూనె కుంది నిండావేసి పిదప ఆ కుందికి మూడు చోట్ల కుంకుమ అలంకారము చేయవలెను. తర్వాత అక్షతలు వేసి దీపారాధనను లక్ష్మీస్వరూపముగాభావించినమస్కారముచేయువలెను.కుందిలోమిగిలినరెండు అడ్డవత్తులు పూజా సమయంలో ధూపము చూపిన తరువాత దీపము చూపించుటకు వాడవలెను.దీపారాధనకు నువ్వులనూనెగాని, కొబ్బరినూనెగాని, ఆవునెయ్యిగాని వాడవచ్చును. మనము ఆచమనము చేసినటువంటి పంచపాత్రలోని నీళ్లు దేవుని పూజకు వినియోగించరాదు. పూజకు విడిగా ఒకగ్లాసుగాని, చెంబుగాని తీసుకొని దానిలో శుద్ధ జలమును పోసి ఆ చెంబునకు కలశారాధన చేసి ఆ నీళ్లు మాత్రమే దేవుని పూజకు ఉపయోగించవలెను.

# దూర్వాగణపతి వ్రతము

దూర్వాగణపతి పూజకు కావలసిన వస్తువులు : విఘ్నేశ్వరుని బొమ్మ (తమ శక్తికొలది బంగారముతోనైనను, వెండితోనైనను లేక మట్టితోనైనను తీసుకొనవలెను), పసుపు, కుంకుమ, గంధం, హారతి కర్పూరం, అక్షతలు, అగ్గిపెట్టె, అగరువత్తులు, వస్త్ర, యజ్ఞో పవీతములు, ముఖ్యముగా గరిక చిగుళ్లు. నైవేద్యము కొరకు ప్రత్యేక పదార్థములు.

పిమ్మట యజమానులు (పూజచేసేవారు) ఈ దిగువ కేశవనామాలను స్మరిస్తూ ఆచమనం చేయాలి. ఈ నామములు మొత్తం 24 కలవు.

1. 'ఓం కేశవాయ స్వాహా' అని చెప్పుకుని చేతిలో నీరు తీసుకొని లోనికి తీసుకోవాలి.

2. 'ఓం నారాయణాయ స్వాహా' అనుకుని ఒకసారి

3. 'ఓం మాధవాయ స్వాహా' అనుకుని ఒకసారి జలమును పుచ్చుకోవలెను. తరువాత

4. 'ఓం గోవిందాయ నమః' అని చేతులు కడుగుకోవాలి.

5.'విష్ణవే నమః'అనుకుంటూ నీళ్ళు త్రాగి, మధ్య వ్రేలు, బొటనవ్రేళ్లతో కళ్లు తుడుచుకోవాలి.

6. 'ఓం మధుసూదనాయ నమః' అని పై పెదవిని కుడినుంచి ఎడమకి నిమురుకోవాలి.

7. 'ఓం త్రివిక్రమాయ నమః' క్రింది పెదవిని కుడినుంచి ఎడమకి నిమురుకోవాలి.

8,9. 'ఓం వామనాయ నమః' 'ఓం శ్రీధరాయ నమః' ఈ రెండు నామాలు స్మరిస్తూ తలపై కొంచెం నీళ్లు చల్లుకోవాలి.

10. ఓం హృషీకేశాయ నమః ఎడమ చేతితో నీళ్లు చల్లాలి.

11. ఓం పద్మనాభాయ నమః పాదాలపై ఒక్కొక్క చుక్క నీరు చల్లుకోవాలి.

12. ఓం దామోదరాయ నమః శిరస్సుపై జలమును ప్రోక్షించుకోవలెను.

13. ఓం సంకర్షణాయ నమః చేతివ్రేళ్లు గిన్నెలా వుంచి గడ్డము తుడుచుకోవలెను.

14. ఓం వాసుదేవాయ నమః వ్రేళ్లతో ముక్కును వదులుగా పట్టుకోవలెను.

15,16. ఓం ప్రద్యుమ్నాయ నమః ఓం అనిరుద్ధాయ నమః నేత్రాలు తాకవలెను.

17,18. ఓం పురుషోత్తమాయ నమః ఓం అధోక్షజాయ నమః రెండు చెవులూ తాకవలెను.

19,20. ఓం నారసింహాయ నమః ఓం అచ్యుతాయ నమః బొడ్డును స్పృశించవలెను.

21. ఓం జనార్దనాయ నమః చేతివ్రేళ్లతో వక్షస్థలం, హృదయం తాకవలెను.

22. ఓం ఉపేంద్రాయ నమః చేతి కొనతో శిరస్సు తాకవలెను.

23,24.ఓం హరయే నమః ఓం శ్రీకృష్ణాయ నమః కుడి మూపురమును ఎడమ చేతితోను, ఎడమ మూపురమును కుడిచేతిఆచమనము చేసిన తరువాత ఆచమనము చేసి, వెంటనే సంకల్పము చెప్పుకోవలెను.

# దుర్వాగణపతి వ్రతము

ఆచమనము అయిన తరువాత, కొంచెం నీరు చేతిలో పోసుకుని నేలపై చిలకరించుతూ ఈ శ్లోకము పఠించవలెను.

శ్లో॥ ఉత్తిష్ఠంతు భూత పిశాచాః యేతే భూమిభారకాః

యేతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥

ప్రాణాయామమ్య : ఓం భూః - ఓం భువః ఓం సువః - ఓం మహః - ఓం జనః ఓం తపః - ఓగ్ ం సత్యం - ఓం తత్ సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహీధియోయోనః ప్రచోదయాత్- ఓం ఆపోజ్యోతిరసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం అని సంకల్పము చెప్పుకొనవలెను.

సంకల్పము : మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభన ముహూర్తే ఆద్య బ్రహ్మణః (ఇక్కడ శ్రీ మహావిష్ణో రాజ్ఞయా అని కూడా చెప్పవచ్చు) ద్వితీయ పరార్థే శ్వేత వరాహ కల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూ ద్వీపే భరతవర్షే భరత ఖండే మేరోర్దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే (మనకు శ్రీశైలము ప్రధాన క్షేత్రము కావున మనము శ్రీశైలమునకు ఏ దిక్కున ఉన్నామో ఆ దిక్కు చెప్పుకొనవలెను), కృష్ణా గోదావర్యోః మధ్యప్రదేశే (మనంఏఏనదులకుమధ్యనఉన్నామోఆయానదులపేర్లుచెప్పుకొనవలెను), శోభన గృహే (అద్దె ఇల్లు అయినచో వసతిగృహే అనియు, సొంత ఇల్లయినచోస్వగృహే అనియు చెప్పుకొనవలెను), సమస్తదేవతా బ్రాహ్మణ హరిహర సన్నిధౌ అస్మిన్ వర్తమానే వ్యావహారిక చాంద్రమానేన .......సంవత్సరే, (ఇక్కడ తెలుగు సంవత్సరమను అంటే పూజ చేయునపుడు ఏ సంవత్సరము జరుగుచున్నదో ఆ సంవత్సరము యొక్క పేరునుచెప్పుకోవలెను),........అయనే(సంవత్సరమునకురెండు అయనములు-ఉత్తరాయణము, దక్షిణాయనము. జనవరి 15 మకర సంక్రమణం మొదలు జూలై 14 కర్కాటక సంక్రమణం వరకు ఉత్తరాయణము, జూలై 15 కర్కాటక సంక్రమణం నుండి మరల జనవరి 14 పెద్దపండుగ అనగా మకర సంక్రమణం వరకు దక్షిణాయనం.పూజచేయునపుడు ఏ అయనము జరుగుచున్నదో దానిని చెప్పవలెను) ...... ఋతుః, (వసంత, గ్రీష్మ, వర్ష మొ॥ ఋతువులలో పూజ సమయములో జరుగుచున్న ఋతువు పేరు) మాసే, (చైత్ర, వైశాఖ మొ॥ పన్నెండు మాసములలో పూజ సమయములో జరుగుచున్న మాసం పేరు) .....పక్షే,

# దుర్వాగణపతి వ్రతము

(నెలకు రెండు పక్షములు పౌర్ణమికి ముందు శుక్లపక్షము, అమావాస్యకు ముందు కృష్ణపక్షములు వీటిలో పూజ జరుగుచున్న సమయమున గల పక్షము పేరు) .....తిథౌ, (ఆరోజు తిథి) ....వాసరే (ఆరోజు ఏ వారమనదీ చెప్పుకొని) శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణే ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ మమ ఉపాత్త సమస్త దురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం పురుషులైనచో శ్రీమాన్ ....... గోత్రస్య..... నామధేయః, శ్రీమత్యః, గోత్రస్య, నామధేయస్య అనియు, స్త్రీలైనచోశ్రీమతి,గోత్రవతి, నామధేయవతి, శ్రీమత్యాః, గోత్రవత్యాః, నామధేయవత్యాః అనియు (పూజచేయువారి గోత్రము, నామము చెప్పి) నామధేయస్యః దర్మపత్నీ సమేతస్య (పురుషులైనచో) మమ సహకుటుంబస్య, క్షేమ స్థైర్య వీర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం, ధర్మార్థ కామ మోక్ష ఫలపురుషార్థ సిద్ధ్యర్థం, పుత్రపౌత్రాభి వృద్ధ్యర్థం సకలవిధ మనోవాంఛాఫలసిద్ధ్యర్థం, శ్రీ వరసిద్ధి వినాయక దేవతా ముద్దిశ్య వరసిద్ధి వినాయక దేవతా ప్రీత్యర్థం (ఏ దేవుని పూజించుచున్నామో ఆదేవునియొక్క పేరు చెప్పుకొని) సంభవద్భిరుపచారైః సంభవతానియమేన సంభవతా ప్రకారేణ యావచ్ఛక్తి (నాకు తోచిన రీతిలో, నాకు తోచిన నియమములతో, నాకు తోచిన విధముగా, భక్తి శ్రద్ధలతో సమర్పించుకొంటున్న పూజ) ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే. తదంగ కలశపూజాం కరిష్యే ॥ పిదప కలశారాధనను చేయవలెను.

కలశపూజను గూర్చిన వివరణ : వెండి, రాగి, లేక కంచు గ్లాసులు (లేదా పంచపాత్రలు) రెండింటిలో శుద్ధ జలమును తీసుకొని ఒకదానియందు ఉద్ధరిణిని, రెండవదానియందు అక్షతలు, తమలపాకు, పువ్వు ఉంచుకొనవలెను. రెండవపాత్రకు బయట మూడు వైపులా గంధమును వ్రాసి కుంకమను అద్దవలెను. ఇట్లు చేయునపుడు గ్లాసును గుండ్రముగా త్రిప్పుచూ గంధమును గాని, కుంకుమనుగాని పూయరాదు. గంధమును ఉంగరపు వేలితో పూయవలెను. కుంకుమ అక్షతలు వగైరా బొటన, మధ్య, ఉంగరపు వ్రేళ్లనుకలిపిసమర్పించవలెను.యజమానులు(ఒక్కరైతేఒకరు, దంపతులైతే ఇద్దరూను) ఆ కలశాన్ని కుడిచేతితో మూసివుంచి, ఇలా అనుకోవాలి. ఈ విధముగా కలశమును తయారుచేసి పూజను చేయునపుడు మొదటగా ఈ శ్లోకమును చదువవలెను.

మం॥ కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రస్సమాశ్రితః

మూలే తత్ర స్థితో బ్రహ్మామధ్యేమాతృ గణాస్మృతాః ॥

# దుర్వాగణపతి వ్రతము

ఋగ్వేదో థ యజుర్వేదస్సామవేదోహ్యాధర్వణః

అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః

శ్లో॥ గంగైచ యమునేచైవ కృష్ణే, గోదావరి, సరస్వతీ, నర్మదా సింధు

కావేర్యా జలేస్మిన్ సన్నిధిం కురు ॥

ఇక్కడ ఇలా శ్లోకము ముగిసిన తరువాత ఆయాతు శ్రీ మహాగణపతి (ఏ దేవుని పూజైతే చేస్తున్నామో ఆ దేవుని పేరును చెప్పవలెను) పూజార్థం మమ దురితక్షయకారకాః కలశోదకేన ఓం దేవం సంప్రోక్ష్య (కలశమందలి ఉదకమును దేవునిపై చల్లాలి), ఓం ఆత్మానం సంప్రోక్ష్య అని (ఆ నీటిని తనపై చల్లుకోవాలి) ఓం పూజా ద్రవ్యాణి సంప్రోక్ష్య (పూజాద్రవ్యములపై కూడా చల్లాలి) కలశమందలి నీటిని పై మంత్రం చదువుతూ పువ్వుతోగాని, ఆకుతోగానీ చల్లాలి.

మార్జనము : ఓం అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపివా

యస్స్మరే త్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః ॥

అని పిదప కాసిని అక్షతలు, పసుపు, గణపతిపై వేసి, ఆయనను తాకి నమస్కరించి ప్రాణప్రతిష్ఠాపన చేయవలెను. ప్రాణప్రతిష్ఠ అనగా శ్రీ మహా గణాధిపతయేనమః ప్రాణప్రతిష్ఠాపన ముహూర్తస్సుముహూర్తోస్తు తథాస్తు. తరువాత ఇలా చదువుతూ విఘ్నేశ్వరునికి నమస్కరించవలెను.

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్

ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే ॥

సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణకః

లంబోదరశ్చ వికటో విఘ్నరాజో వినాయకః

ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః

వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబః స్కంధపూర్వజః

షోడశైతాని నామాని యఃపఠేచ్ఛృణుయాదపి

విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా

సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే ॥

విఘ్నేశ్వరపూజకు మొట్టమొదటగా చదువవలసిన ఈ శ్లోకమును చదివి ప్రార్థించినచో సర్వ విఘ్నములు తొలగిశుభములు కలుగును. విద్యార్థులకు విద్య అధికమగును. మోక్షార్థులకు మోక్షము, ధనము కోరినవారు ధనము పొందెదరు.

# దుర్వాగణపతి వ్రతము

పిదప షోడశోపచార పూజను చేయవలెను. షోడశోపచారములనగా ఆవాహన, ఆసనం, అర్ఘ్యం, పాద్యం, ఆచమనీయం, స్నానం, వస్త్రం, యజ్ఞోపవీతం, గంధం, పుష్పం, ధూపం, దీపం, నైవేద్యం, తాంబూలం, నమస్కారం, ప్రదక్షిణములు మొదలగునవి. పిదప షోడశోపచార పూజను చేయవలెను. షోడశోపచారములనగా ధ్యాన, ఆవాహన, ఆసనం, అర్ఘ్యం, పాద్యం, ఆచమనీయం, స్నానం, వస్త్రం, యజ్ఞోపవీతం, గంధం, పుష్పం, ధూపం, దీపం, నైవేద్యం, తాంబూలం, నమస్కార ప్రదక్షిణములు మొదలగునవి. దుర్వార పత్రములతో (గరిక చిగుళ్లు) ఈ పూజ చేయవలెను.

శ్రీ మహాగణపతి భక్తుల కోర్కెలన్నీ తీర్చును.

అథ షోడశోపచార పూజాః

ధ్యానం

శ్లో॥ భవసంచిత పాపౌఘ విధ్వంసన విచక్షణం,
విఘ్నాంధకారభాస్వంతం విఘ్నరాజ మహంభజే ॥
ఏకదంతం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజం,
పాశాంకుశ ధరం దేవం ధ్యాయే త్సిద్ధివినాయకం ॥
ఉత్తమం గణనాథస్య వ్రతం సంపత్కరం శుభం,
భక్తాభీష్టప్రదం తస్మాత్ ధ్యేయేత్తం విఘ్ననాయకమ్ ॥
ధ్యాయే ద్గజాననం దేవం తప్తకాంచన సన్నిభం,
చతుర్భుజం మహాకాయం సర్వాభరణ భూషితం ॥

శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి - ధ్యానం సమర్పయామి అని గణపతిని మనస్సున ధ్యానించి నమస్కరించవలెను.

ఆవాహనం : శ్లో॥ అత్రాగచ్ఛ జగద్వంద్య సురరాజార్చితేశ్వర,
అనాథనాథ సర్వజ్ఞ గౌరీగర్భసముద్భవ ॥

శ్రీ మహాగణాధిపతయే నమః ఆవాహయామి. ఆవాహనార్థం అక్షతాం సమర్పయామి. అనగా మనస్ఫూర్తిగా దేవుని మన ఇంట్లోకి ఆహ్వానించడం. అట్లు మనస్సున స్మరిస్తూ అక్షతలు దేవునిపై వేయవలెను.

ఆసనం : శ్లో॥ మౌక్తికైః పుష్యరాగైశ్చ నానారత్నై ర్విరాజితం,
రత్నసింహాసనం చారు ప్రీత్యర్థం రతిగృహ్యతాం ॥

# దుర్వాగణపతి వ్రతము

శ్రీమహాగణాధిపతయేనమః నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి. సింహాసనార్థం అక్షతాం సమర్పయామి. దేవుడు కూర్చుండుటకై మంచి బంగరుపీట వేసినట్లు అనుకుంటూ అక్షతలు వేయవలెను.

అర్ఘ్యం : శ్లో॥ గౌరీపుత్ర నమస్తేస్తు శంకరప్రియనందన,
గృహాణార్ఘ్యం మయాదత్తం గంధపుష్పాక్షతై ర్యుతం ॥

శ్రీ మహాగణాధిపతయే నమః హస్తౌః అర్ఘ్యం సమర్పయామి. దేవుడు చేతులు కడుగుకొనుటకై నీళ్ళిస్తున్నామని మనసున తలుస్తూ, ఉద్ధరిణితో నీరు వేరొక గిన్నెలో వద లవలయును.

పాద్యం : శ్లో॥ గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్ట ప్రదాయిక
భక్త్యా పాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానన ॥

శ్రీ మహాగణాధిపతయే నమః పాదౌః పాద్యం సమర్పయామి. దేవుడు కాళ్లు కడుగుకొనుటకు నీరు ఇస్తున్నామని మనసున అనుకుంటూ పువ్వుతో పంచపాత్రలోని నీరు అదే గిన్నెలో ఉద్ధరిణెతో వదలవలెను.

ఆచమనం : శ్లో॥ అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ పరిపూజిత,
గృహాణాచమనం దేవ తుభ్యం దత్తం మయా ప్రభో ॥

శ్రీ మహాగణాధిపతయే నమః ముఖే ఆచమనీయం సమర్పయామి. అంటూ దేవుని ముఖము కడుగుకొనుటకై నీళ్ళిస్తున్నామని మనమున తలుస్తూ పైన చెప్పిన పాత్రలో ఉద్ధరిణెతో ఒకమారు నీరు వదలవలెను.

సూచన : అర్ఘ్యం, పాద్యం, ఆచమనం మొదలగు వాటికి ఉద్ధరిణెతో నీరు వేరొక పాత్రలో వదలవలెను. అరివేణంలో వదలరాదు.

మధుపర్కం : శ్లో॥ దధిక్షీరసమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితం,
మధుపర్కం గృహాణేదం గజవక్త్ర నమోస్తుతే ॥

శ్రీ మహాగణాధిపతయే నమః మధుపర్కం సమర్పయామి. స్వామివారికి స్నానం చేయుటకు వస్త్రమిచ్చుచున్నామని తలుస్తూ, ఈ మధుపర్కంను (ప్రత్తిని పెద్దబొట్టుబిళ్ళ సైజులో గుండ్రముగా చేసి నీటిలో తడిపి ఆపైన రెండువైపులా పసుపులో అద్ది ఉంచుకొనవలెను) ఆయన ప్రతిమకు అద్దవలెను.

పంచామృతస్నానం : శ్లో॥ స్నానంపంచామృతైర్దేవ గృహాణ గణనాయక
అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ గణపూజిత ॥

# దుర్వాగణపతి వ్రతము

శ్రీ మహాగణాధిపతయే నమః పంచామృత స్నానం సమర్పయామి అని స్నానమునకు పంచామృతములతో కూడిన నీరు ఇచ్చునట్లు భావించి ఆవునెయ్యి, ఆవుపాలు, ఆవు పెరుగు, తేనె, పంచదార కలిపిన పంచామృతమును స్వామిపై ఉద్ధరిణెతో చల్లవలెను.

శుద్ధోదక స్నానం :

శ్లో॥ గంగాది సర్వతీర్థేభ్య ఆహృతై రమలై ర్జలైః,

స్నానం కురుష్వ భగవ న్నుమాపుత్ర నమోస్తుతే ॥

శ్రీ మహాగణాధిపతయే నమః శుద్ధోదకస్నానం సమర్పయామి. పంచపాత్రలోని శుద్ధ నీటిని పువ్వుతో దేవునిపై చల్లవలెను.

వస్త్రయుగ్మం :

శ్లో॥ రక్తవస్త్రద్వయం చారు దేవయోగ్యం చ మంగళం,

శుభప్రదం గృహాణ త్వం లంబోదర హరాత్మజ ॥

శ్రీ మహాగణాధిపతయే నమః వస్త్రయుగ్మం సమర్పయామి అనుచు వస్త్రమును (పైన చెప్పినట్లు ప్రత్తిని కుంకుమలో అద్దినచో అది వస్త్రమగును) స్వామివారి ప్రతిమకు అద్దవలెను.

యజ్ఞోపవీతం :

శ్లో॥ రాజితం బ్రహ్మసూత్రంచ కాంచనంచత్తరీయకం,

గృహాణ సర్వధర్మజ్ఞ భక్తానా మిష్టదాయక ॥

శ్రీ మహాగణాధిపతయే నమః ఉపవీతం సమర్పయామి అనగా జందెమును ఇవ్వవలెను. ఇదియును ప్రత్తితో చేయవచ్చును. ప్రత్తిని తీసుకొని పసుపుచేత్తో బొటన వ్రేలు, మధ్య వ్రేలితో మధ్యమధ్య నలుపుతూపొడవుగాచేసి,కుంకుమఅద్దవలెను. దీనిని పురుషదేవతా పూజకు మాత్రమే సమర్పించవలెను.

గంధం : శ్లో॥ చందనాగరుకర్పూర కస్తూరీ కుంకుమాన్వితం,

విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగుహ్యతామ్ ॥

శ్రీ మహాగణాధిపతయే నమః గంధాన్ సమర్పయామి. ముందుగా తీసిపెట్టుకున్న గంధమును కుడిచేతి ఉంగరం వ్రేలుతో స్వామివారి ప్రతిమపై చల్లవలెను.

అక్షతలు :

శ్లో॥ అక్షతాన్ దవళాన్ దివ్యాన్ శాలీయాన్ స్తండులాన్ శుభాన్,

గృహాణ పరమానంద ఈశపుత్ర నమోస్తుతే ॥

# దుర్వాగణపతి వ్రతము

శ్రీ మహాగణాధిపతయే నమః అక్షతాన్ సమర్పయామి. (అక్షతలకు కొద్ది బియ్యమును తడిపి పసుపువేసి కలుపవలెను) అక్షతలు తీసుకొని స్వామివారి ప్రతిమపై చల్లవలెను.

పుష్ప సమర్పణ : శ్లో॥ సుగంధాని సుపుష్పాణి జాజీకుందముఖానిచ,
ఏకవింశతి పత్రాణి సంగృహాణ నమోస్తుతే ॥

శ్రీ మహాగణాధిపతయే నమః పుష్పాణి సమర్పయామి. స్వామివారికి పువ్వులతో అలంకారము చేయవలెను. పిదప శ్రీ విఘ్నేశ్వరునికి అథాంగపూజను చేయవలెను. ఒక్కొక్క మంత్రమునకు పసుపు, కుంకుమలనుగాని, పువ్వులనుగాని స్వామిపై వేస్తూ పూజించవలెను. ఇచ్చట కూడా గరిక చిగుళ్లతో పూజించవచ్చును.

**అథాంగ పూజ**

ఓం శ్రీ గణేశాయ నమః పాదౌ పూజయామి; ఓం శ్రీ ఏకదంతాయ నమః
జానునీ పూజయామి; ఓం శ్రీ విఘ్నరాజాయ నమః జంఘే పూజయామి;
ఓం శ్రీ ఆఖువాహనాయ నమః ఊరూ పూజయామి; ఓం శ్రీ హేరంబాయ నమః
కటిం పూజయామి; ఓం శ్రీ లంబోదరాయ నమః ఉదరం పూజయామి;
ఓం శ్రీ గణనాథాయ నమః నాభిం పూజయామి; ఓం శ్రీ గణేశాయ నమః
హృదయం పూజయామి; ఓం శ్రీ స్థూలకంఠాయ నమః కంఠం పూజయామి;
ఓం శ్రీ స్కంధాగ్రజాయ నమః స్కందౌ పూజయామి; ఓం శ్రీ పాశహస్తాయ నమః
హస్తౌ పూజయామి; ఓం శ్రీ గజవక్త్రాయ నమః వక్త్రం పూజయామి;
ఓం శ్రీ విఘ్నహంత్రే నమః నేత్రం పూజయామి; ఓం శ్రీ శూర్పకర్ణాయ నమః
కర్ణౌ పూజయామి; ఓం శ్రీ ఫాలచంద్రాయ నమః లలాటం పూజయామి;
ఓం శ్రీ సర్వేశ్వరాయ నమః శిరః పూజయామి; ఓం శ్రీ విఘ్నరాజాయ నమః సర్వాణ్యంగాని పూజయామి. అనంతరం ఓం గజాననాయనమః ఓం గజవక్త్రాయ నమః మొదలగు 108 పేర్లతో వినాయకుని పూజించవలెను.

దీనినిఅష్టోత్తర శతనామావళి అంటారు. ఒక్కొక్క నామము చెప్పునప్పుడు పసుపుగాని, అక్షతలు గాని, కుంకుమగాని స్వామిపై వేసి పూజించవలెను. ఈ దూర్వాగణపతి వ్రతమందు గరిక చిగుళ్లను వేసి కూడా పూజించవచ్చును.

# దుర్వాగణపతి వ్రతము

**అథాష్టోత్తర శతనామపూజా**

ఓం గజాననాయ నమః ఓం శివప్రియాయాయ నమః ఓం విష్ణుప్రియాయాయ నమః

ఓం గణాధ్యక్షాయ నమః ఓం శీఘ్రకారిణే నమః ఓం భక్తజీవితాయ నమః

ఓం విఘ్నరాజాయ నమః ఓం శాశ్వతాయ నమః ఓం జితమన్మథాయ నమః

ఓం వినాయకాయ నమః ఓం బలాయ నమః 40 ఓం ఐశ్వర్యకారణాయ నమః

ఓం ద్వైమాతురాయ నమః ఓం భవాత్మజాయ నమః ఓం యక్షకిన్నర సేవితాయ నమః

ఓం ప్రముఖాయ నమః ఓం పురాణపురుషాయ నమః ఓం గంగాసుతాయ నమః

ఓం సుముఖాయ నమః ఓం పూష్ణే నమః ఓం గణాధీశాయ నమః 80

ఓం కృతినే నమః ఓం పుష్క రోక్షిప్తవారిణే నమః ఓం గంభీరనినదాయ నమః

ఓం సుప్రదీపాయ నమః 10 ఓం అగ్రగణ్యాయ నమః ఓం వటవే నమః

ఓం సుఖనిధయే నమః ఓం అగ్రపూజ్యాయ నమః ఓం అభీష్టవరదాయ నమః

ఓం సురాధ్యక్షాయ నమః ఓం అగ్రగామినేన నమః ఓం జ్యోతిషే నమః

ఓం సురారిఘ్నాయ నమః ఓం మంత్ర కృతే నమః ఓం భక్తనిధయే నమః

ఓం మహాగణపతయే నమః ఓం చామీకరప్రభాయ నమః 50 ఓం భావగమ్యాయ నమః

ఓం మాన్యాయ నమః ఓం సర్వ స్మైమ్యై నమః ఓం మంఙ్గళప్రదాయ నమః

ఓం మహాకాలాయ నమః ఓం సర్వోపాస్యాయ నమః ఓం అవ్య క్తాయ నమః

ఓం మహాబలాయ నమః ఓం సర్వ కర్త్రే నమః ఓం అప్రాకృత పరాక్రమాయ నమః

ఓం హేరంబాయ నమః ఓం సర్వనేత్రే నమః ఓం సత్యధర్మిణే నమః 90

ఓం లమ్బజఠరాయై నమః ఓం సర్వసిద్ధిప్రదాయ నమః ఓం సఖయే నమః

ఓం హ్రస్వగ్రీవాయ నమః 20 ఓం సర్వసిద్ధయే నమః ఓం సరసామ్బునిధయే నమః

ఓం మహోదరాయ నమః ఓం పఞ్చహస్తాయ నమః ఓం మహేశాయ నమః

ఓం మదోత్కటాయ నమః ఓం పార్వతీనందనాయ నమః ఓం దివ్యాఙ్గాయ నమః

ఓం మహావీరాయ నమః ఓం ప్రభవే నమః ఓం మణికిఙ్కిణిమేఖలాయ నమః

ఓం మంత్రిణే నమః ఓం కుమారగురవే నమః 60 ఓం సమస్తదేవతామూర్తయే నమః

ఓం మఙ్గళస్వరాయ నమః ఓం అక్షోభ్యాయ నమః ఓం సహిష్ణవే నమః

ఓం ప్రమథాయ నమః ఓం కుఞ్జరాసురభఞ్జనాయ నమః ఓం సతతోత్థితాయ నమః

ఓం ప్రథమాయ నమః ఓం ప్రమోదోత్తాననయనాయ నమః ఓం విఘాతకారిణే నమః

ఓం ప్రాజ్ఞాయ నమః ఓం మోదకప్రియాయాయ నమః ఓం విశ్వదృశే నమః 100

# దుర్వాగణపతి వ్రతము

ఓం విఘ్నకర్త్రే నమః ఓం కాంతిమతే నమః ఓం విశ్వరక్షాకృతే నమః
ఓం విఘ్నహర్త్రే నమః 30 ఓం ధృతిమతే నమః ఓం కళ్యాణగురవే నమః
ఓం విశ్వనేత్రే నమః ఓం కామినే నమః ఓం ఉన్మత్తవేషాయ నమః
ఓం విరాట్పతయే నమః ఓం కపిత్థపనసప్రియాయ నమః ఓం అపరాజితే నమః
ఓం శ్రీపతయే నమః ఓం బ్రహ్మచారిణే నమః ఓం సమస్తజగదాధారాయ నమః
ఓం వాక్పతయే నమః ఓం బ్రహ్మరూపిణే నమః 70 ఓం సర్వైశ్వర్యప్రదాయ నమః
ఓంశృంగారిణేనమః ఓం బ్రహ్మవిద్యాదిదానభువే నమః ఓం అక్రాన్తచిదచిత్ప్రభవే నమః
ఓం ఆశ్రితవత్సలాయ నమః ఓం జిష్ణవే నమః ఓం శ్రీవిఘ్నేశ్వరాయ నమః 108
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః
అష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి.
పిదప అగరువత్తిని వెలిగించి......
శ్లో॥ దశాంగం గగ్గులోపేతం సుగంధం సుమనోహరం
ధూపం గృహాణ దేవేశ విఘ్నరాజ నమోస్తుతే ॥
ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ధూప మాఘ్రాపయామి. ధూపం సమర్పయామి అంటూ ఎడమచేత్తో గంట వాయిస్తూ కుడిచేత్తో అగరుబత్తిని తిప్పుతూ పొగను స్వామికి చూపవలెను. పిమ్మట మొదట్లో చెప్పిన విధంగా దీపారాధనలో వున్న అదనపు వత్తులలో ఒకదానిని తీసుకొని హారతి వెలిగించే దాంట్లో వేసి వెలిగించి గంట మ్రోగిస్తూ ఆ దీపం స్వామికి చూపుతూ.....
శ్లో॥ భక్త్యాదీపం ప్రచ్ఛయామి - దేవాయ పరమాత్మనే
త్రాహిమాం నరకాత్ ఘోరాత్ దివ్యజ్యోతిర్నమోస్తుతే ॥
ఓం శ్రీ మహాగణాధిపతయే నమః సాక్షాత్ దీపం దర్శయామి. అటు తరువాత ఒక బెల్లం ముక్క, వడపప్పు (పెసరపప్పును నీటిలో బాగుగా నాననిచ్చి నీరు తీసేసిన అది వడపప్పు అగును), పళ్ళు, కొబ్బరికాయ మొదలగునవి గణపతివద్దనుంచి దానిపై పువ్వుతో నీళ్లు చల్లుతూ ఓం శ్రీ మహాగణాధిపతయేనమః గుడ శకల నైవేద్యం సమర్పయామి. 'ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయస్వాహా, ఓం వ్యానాయస్వాహా, ఓంఉదానాయస్వాహా,ఓంసమానాయ స్వాహా, ఓం శ్రీమహాగణాధిపతయే నమః'అంటూ ఆరుమార్లు చేతితో (చేతిలోని ఉద్ధరిణెతో) స్వామికి నివేదనం చూపించాలి.

# దుర్వాగణపతి వ్రతము

పిదప ఓం శ్రీ మహాగణాధిపతయేనమః నైవేద్యానంతరం 'హస్తౌ ప్రక్షాళయామి'అని ఉద్ధరిణెతో పంచపాత్రలోని నీరు ముందు చెప్పిన అర్ఘ్యపాత్ర (పంచపాత్ర కాకుండా విడిగా చెంబులో పెట్టుకొనే నీళ్ల పాత్ర) లో వదలాలి. తరువాత 'పాదౌప్రక్షాళయామి'అని మరోసారి నీరు అర్ఘ్య పాత్రలో ఉద్ధరిణెతో వదలాలి. పునః శుద్ధాచమనీయం సమర్పయామి అని ఇంకొక పర్యాయం నీరు వదలాలి. నిత్యపూజా విధానమందు ఈవిధంగా చేసే నైవేద్యం భాద్రపద శుద్ధచవితి అనగా వినాయకచతుర్థినాడు 9 రకముల పిండివంటలు చేసి అందు బియ్యపు పిండి, బెల్లం రెండూ కలిపి చేసిన ఉండ్రాళ్లు ప్రధానంగా నివేదన చేయాలి.

తదనంతరం ....ధూపం :

శ్లో॥ దశాంగం గగ్గులోపేతం సుగంధం సుమనోహరం

ధూపం గృహాణ దేవేశ విఘ్నరాజ నమోస్తుతే ॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ధూప మాఘ్రాపయామి. ధూపం సమర్పయామి. అంటూ ఎడమచేత్తో గంట వాయిస్తూ కుడిచేత్తో అగరుబత్తిని తిప్పుతూ పొగను స్వామికి చూపవలెను.

దీపం:

శ్లో॥ భక్త్యాదీపం ప్రచ్ఛయామి - దేవాయ పరమాత్మనే

త్రాహిమాం నరకాత్ ఘోరాత్ దివ్యజ్యోతిర్నమోస్తుతే ॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః సాక్షాత్ దీపం దర్శయామి అని మొదట్లో చెప్పిన విధంగా దీపారాధనలో వున్న అదనపు వత్తులలో ఒకదానిని తీసుకొని హారతి వెలిగించే దాంట్లో వేసి వెలిగించి గంట మ్రోగిస్తూ ఆ దీపం స్వామికి చూపుతూ పై శ్లోకమును చదువవలెను.

నైవేద్యం:

ఒక బెల్లం ముక్క, వడపప్పు (పెసరపప్పును నీటిలో బాగుగా నాననిచ్చి నీరు తీసేసిన అదివడపప్పుఅగును),పళ్ళు,కొబ్బరికాయమొదలగునవిగణపతివద్దనుంచి నిత్యపూజా విధానమందు ఈవిధంగా చేసే నైవేద్యం దూర్వాగణపతి వ్రతము ఆచరించునపుడు (శ్రావణ శుద్ధ చవితినాడు) పిండివంటలతో స్వామికి నైవేద్యము చేస్తారు. నైవేద్యము పెట్టు పదార్థములను సిద్ధము చేసికొని వాటిపై పువ్వుతో నీళ్లు చల్లుతూ ఎడమచేత్తో గంటవాయిస్తూ ఓం శ్రీ మహాగణాధిపతయేనమః గుడ శకల నైవేద్యం సమర్పయామి.

# దుర్వాగణపతి వ్రతము

'ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయస్వాహా, ఓం వ్యానాయస్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం శ్రీమహాగణాధిపతయే నమః'అంటూ ఆరుమార్లు చేతితో(చేతిలోనిఉద్ధరిణెతో)స్వామికినివేదనంచూపించాలి.పిదపఓంశ్రీమహాగణాధిపతయేనమః నైవేద్యానంతరం 'హస్తౌ ప్రక్షాళయామి'అని ఉద్ధరిణెతో పంచపాత్రలోని నీరు ముందు చెప్పిన అర్ఘ్యపాత్ర (పంచపాత్ర కాకుండా విడిగా చెంబులో పెట్టుకొనే నీళ్ల పాత్ర) లో వదలాలి. తరువాత 'పాదౌప్రక్షాళయామి'అని మరోసారి నీరు అర్ఘ్య పాత్రలో ఉద్ధరిణెతో వదలాలి. పునః శుద్ధాచమనీయం సమర్పయామి అని ఇంకొక పర్యాయం నీరు వదలాలి.

తాంబూలం :

శ్లో॥ పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం
ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం ॥

శ్రీ మహాగణాధిపతయే నమః తాంబూలం సమర్పయామి అని చెబుతూ మూడు తమలపాకులు, రెండు పోకచెక్కలు వేసి స్వామివద్ద ఉంచాలి. తాంబూలం వేసుకున్నాక నోరు కడుక్కొనుటకు నీరు ఇస్తున్నామని తలుస్తూ, 'తాంబూల చరవణానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి'అంటూ ఉద్ధరిణెతో నీరు అర్ఘ్యపాత్రలో వదలాలి. పిమ్మట కర్పూరం వెలిగించి......

శ్లో॥ ఘృతవర్తి సహస్త్రైశ్చ కర్పూరశకలైస్తథా,
నీరాజనం మయాదత్తం గృహాణ వరదో భవ ॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః నీరాజనం సమర్పయామి అని కర్పూర బిళ్ళలు హారతి కుందిలో వేసి ముందుగా దీపారాధనకు వెలిగించిన దీపంతో వెలిగించి, మూడుమార్లు త్రిప్పుచూ, చిన్నగా గంట వాయించవలెను. అనంతరం మళ్లీ పువ్వుతో నీరు హారతి కుంది చివర వదులుతూ ' కర్పూర నీరాజనానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి ' అని చెప్పి నీరాజనం స్వామివారికి చూపించి తరువాత ఇంటిలోని వారందరూ హారతిని కళ్ళకు అద్దుకోవాలి. పిమ్మట గరికను తీసుకొని ఈక్రింది నామాలను జపిస్తూ స్వామివారిపై ఈ గరికతో పూజ చేయవలెను.

**అథ దూర్వాయుగ్మ పూజాః**

ఓం గణాధిపాయ నమః దూర్వాయుగ్మం పూజయామి

ఓం ఉమాపుత్రాయ నమః దూర్వాయుగ్మం పూజయామి

ఓం ఆఖువాహనాయ నమః దూర్వాయుగ్మం పూజయామి

# దుర్వాగణపతి వ్రతము

ఓం వినాయకాయ నమః దూర్వాయుగ్మం పూజయామి

ఓం ఈశపుత్రాయ నమః దూర్వాయుగ్మం పూజయామి

ఓం వరసిద్ధిప్రదాయకాయ నమః దూర్వాయుగ్మం పూజయామి

ఓం ఏకదంతాయ నమః దూర్వాయుగ్మం పూజయామి

ఓం ఇభవక్త్రాయ నమః దూర్వాయుగ్మం పూజయామి

ఓం మూషికవాహనాయ నమః దూర్వాయుగ్మం పూజయామి

ఓం కుమారగురవే నమః దూర్వాయుగ్మం పూజయామి

తరువాత అక్షతలు, పువ్వులు, చిల్లర డబ్బులు చేతితో పట్టుకొని,

మంత్రపుష్పం : శ్లో॥ గణాధిప నమస్తేస్తు ఉమాపుత్ర గజానన,

వినాయకేశతనయ సర్వసిద్ధి ప్రదాయక ।

ఏకదంతైకవదన తథా మూషిక వాహన

కుమారగురవే తుభ్యం సమర్పయామి సుమాంజలిం ॥

ఓం శ్రీ మహాగణాధిపతయేనమః యథాశక్తి మంత్రపుష్పంసమర్పయామిఅనిచెప్పుకొని అక్షతలు, పువ్వులు, చిల్లర స్వామివద్ద ఉంచవలెను. పిమ్మట ఈ దిగువ మంత్రం జపిస్తూ మూడుసార్లు ప్రదక్షిణలు చేయాలి.

ప్రదక్షిణం : శ్లో॥ ప్రదక్షిణం కరిష్యామి సతతం మోదకప్రియ,

నమస్తే విఘ్న రాజాయ నమస్తే విఘ్ననాశన ॥

శ్లో॥ ప్రమథగణ దేవేశ ప్రసిద్ధే గణనాయక,

ప్రదక్షిణం కరోమి త్వా మీశపుత్ర నమోస్తుతే ॥

శ్లో॥ యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ

తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే ॥

ఓం శ్రీ మహాగణాధిపతయేనమః ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

శ్రీ వినాయకునికి చేతిలో అక్షతలు, పువ్వులు తీసుకొని లేచి నిలబడి మూడు సార్లు ఆత్మప్రదక్షిణ చేసి (అనగా తమలో తాము చుట్టూ తిరిగి) పిమ్మట సాష్టాంగ నమస్కారం చేసి (మగవారు పూర్తింగా పడుకుని తలను నేలకు ఆన్చి, ఆడువారు మోకాళ్లపై పడుకుని కుడికాలు ఎడమకాలుపై వేసి) తరువాత స్వామిపై చేతిలోనున్న అక్షతలు, పువ్వులు చల్లవలెను. (వినాయకునికి 3 గుంజీలు తీస్తే కూడా మంచిది) మరల తమ స్థానమున ఆసీనులై నమస్కరించుచూ ....

# దుర్వాగణపతి వ్రతము

పునఃపూజ : ఓం శ్రీ మహాగణాధిపతయేనమః పునఃపూజాంచ కరిష్యే అని చెప్పుకొని, పంచపాత్రలోని నీటిని చేతితో తాకి, అక్షతలు స్వామిపై చల్లుతూ ఈక్రింది మంత్రములు చదువుకొనవలెను.

ఛత్రం ఆచ్ఛాదయామి, చామరం వీజయామి, నృత్యం దర్శయామి, గీతం శ్రావయామి. సమస్త రాజోపచార, శక్త్యోపచార, భక్త్యోపచార పూజాం సమర్పయామి అనుకొని, నమస్కరిస్తూ ఈక్రింది శ్లోకమును చదువుకొనవలెను.

శ్లో॥ యస్యస్మృత్యాచ నామోక్త్యా తపం పూజా క్రియాదిషు
యానసంపూరతాంయాతి సద్యోవందే తమచ్యుతమ్

ఏతత్ఫలం శ్రీ విఘ్నేశ్వరార్పణమస్తు అంటూ అక్షతలు నీటితోపాటు అరవేణంలో వదలవలెను. పిమ్మట ' శ్రీ మహాగణాధిపతి ప్రసాదం శిరసాగృహ్ణామి ' అనుకొని స్వామివద్ద అక్షతలు తీసుకొని తమ తమ తలలపై వేసుకొనవలెను. ఆ పిదప పసుపు గణపతి ఉన్న పళ్లెము నొకసారి పైకి ఎత్తి తిరిగి క్రింద ఉంచి పళ్లెములో ఉన్న పసుపు గణపతిని తీసి దేవుని పీఠముపై నుంచవలెను. దీనిని ఉద్వాసన చెప్పటం అంటారు.

దూర్వా గణపతి పూజ చేయునపుడు ఉద్వాసన మంత్రము:

'ఓం యజ్ఞేన యజ్ఞమయజంత దేవాః
తాని ధర్మాణి, ప్రథమాన్యాసన్
తేహనాకం మహిమానస్సచంతే
యత్రపూర్వే సాధ్యాస్సంతి దేవాః'

శ్లో॥ యస్య స్మృత్యాచ నోమోక్త్యాతపః పూజాక్రియాదిషు. న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందేతమచ్యుతం మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్ధన, యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే, అనయా ధ్యాన ఆవాహనాది షోడశోపచార పూజాయా చ భగవాన్సర్వాత్మకః శ్రీ గణపతిదేవతా సుప్రీతోవరదోభవతు, శ్రీవినాయక ప్రసాదం శిరసాగృహ్ణామి. నమస్కరించి స్వామివద్దనున్నఅక్షతలను తీసి తలపైవేసుకొని ప్రసాదమును స్వీకరించవలెను.

పూజావిధానం సంపూర్ణమ్.

# Contact

## USA Address Info


Vaachaspathi Veda Vidya
450 Albany,Shaker Road-Loudonville ,
12211 New York USA
Telephone: 518-867-6720
E-mail: info@vaachaspathi.com


## INDIA Address Info


Vaachaspathi Veda Vidya
Vavilala Srinivasa Sharma (Avadhani)
18-4-111/1 , Sagaraveedhi,
LakshmiNagar, Godavarikhani,
Karimnagar, Telangana, India





94 404 82 431
98 484 85 890